
# నేడు సంపూర్ణ చంద్రగ్రహణం






**2026 లో తొలి చంద్రగ్రహణం.**
**చంద్రగ్రహణం ప్రత్యేకతలు పాటించవలసిన నియమాలు**
**పండితులు వాస్తు బ్రహ్మ లక్ష్మి నరసింహ**
**స్వామి ఉపాసకులు ఆరుట్ల పూర్ణచంద్ర చార్యులు**

**జగిత్యాల, మార్చి02, అక్షర రేఖ న్యూస్ సురేష్ మానేరు** ఈ సంవత్సరం 2026, మార్చి 3వ తేదీ, మంగళవారం నాడు చంద్రగ్రహణం సంభవించనుంది. భారతదేశంలో గ్రహణం మధ్యాహ్నామే ప్రారంభమైనప్పటికీ, చంద్రోదయం తర్వాతే మనకు కనిపిస్తుంది. అని పండితులు వాస్తు బ్రహ్మ లక్ష్మి నరసింహ స్వామి ఉపాసకులు ఆరుట్ల పూర్ణచంద్ర చార్యులు వివరిస్తూ చంద్ర గ్రహణం గుంరించి వివరిస్తూ ఈ చంద్రగ్రహణం ప్రారంభం మధ్యాహ్నం 03:20 గంటలకు సంపూర్ణ స్థితి ప్రారంభం అవుతుంది సాయంత్రం 04:34 గంటలకు వరకు ఉంటుంది అని తెలిపారు.ఈ గ్రహణం గరిష్ట గ్రహణం సాయంత్రం 05:04 గంటలకు ఉంది. సంపూర్ణ స్థితి ముగింపు సాయంత్రం 05:33 గంటలకు ఉండును గ్రహణం పూర్తిగా ముగిసే సమయం సాయంత్రం 06:48 గంటలకు ముగుస్తుంది అని తెలిపారు.ఈ చంద్ర గ్రహణం యొక్క ముఖ్య విశేషాలు తెలుపుతూ మనకు భారతదేశంలో కనిపిస్తుందా? అంటే అవును, భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో చంద్రోదయం సమయంలో గ్రహణం యొక్క చివరి దశలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల్లో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. చంద్ర గ్రహణం బ్లడ్ మూన్ గురించి వివరిస్తూ ఇది సంపూర్ణ చంద్రగ్రహణం కావడంతో, చంద్రుడు ముదురు ఎరుపు లేదా రాగి రంగులో కనిపిస్తాడు. అందుకే దీన్ని బ్లడ్ మూన్ అని పిలుస్తారు. ప్రతి సంవత్సరం పాలుగుణ మాసం లో వచ్చే పౌర్ణమి ని హోలీ జరుపుకుంటారు కానీ ఈ సంవత్సరం హోలీ రోజున చంద్ర గ్రహణం ఏర్పడటం మూలంగా హోలీ ని మాత్రం పౌర్ణమి రోజున కాకుండా తెల్లవారి చేసుకోవడం ఉత్తమం అని వివరించారు అలాగే హోలీ పండుగ విశేషమేమిటంటే, ఈ గ్రహణం హోలీ (హోలికా దహన్) రోజే రావడం ఒక అరుదైన అంశం. జ్యోతిష్య అంశం ఈ గ్రహణం సింహ రాశి,పూర్వ ఫల్గుణి నక్షత్రంలో ఏర్పడనుంది. కాబట్టి కొన్ని నియమాలు పాటించడం మంచిది కాబట్టి నియమాలను పాటించడం ముఖ్యం అని చెప్పారు. ఈ గ్రహణం యొక్క సూతక కాలం వివరిస్తూ భారతదేశంలో గ్రహణం కనిపిస్తుంది కాబట్టి, శాస్త్రాల ప్రకారం సూతక కాలం వర్తిస్తుంది. సాధారణంగా చంద్రగ్రహణానికి 9 గంటల ముందే సూతక కాలం ప్రారంభమవుతుంది.చంద్రగ్రహణం సమయంలో, ముఖ్యంగా కేతువు ప్రభావం ఉన్నప్పుడు పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుపుత 1. ఆహారం,పానీయాలు వివరించారు సూతక కాలం అనేది వేధ కాలం లేదా సూతకం ప్రారంభమవుతుంది.ఈ సమయంలో ఆహారం ను తీసుకోకూడదని పెద్దలు చెబుతారు. ప్రతి ఒక్క గ్రహణ కాలంలో దర్భల వినియోగించుకోవాలి ఈ దర్భలను ఇంట్లో నిల్వ ఉన్న పచ్చళ్లు, నీళ్లు,ఇతర ఆహార పదార్థాలపై దర్భలు (గడ్డి) ఉంచాలి. ఇది గ్రహణ కిరణాల ప్రతికూల ప్రభావం ఆహారంపై పడకుండా రక్షిస్తుందని పురాతన కాలం నుంచి వస్తున్న ఆచారం నమ్మకం.ఇక ఆహారం విషయానికి వస్తే గ్రహణం పూర్తయిన తర్వాత వండిన తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. గ్రహణానికి ముందు వండిన పదార్థాలను తినకూడదుఅని తెలిపారు. గ్రహణ సమయంలో చేయకూడని వాటిని వివరిస్తూ నిద్ర గ్రహణ సమయంలో నిద్రపోకూడదు (పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి మినహాయింపు ఉంటుంది) బయటకు వెళ్లడం సాధ్యమైనంత వరకు గ్రహణ కిరణాలు శరీరంపై పడకుండా ఇంట్లోనే ఉండాలి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బయటకు రాకూడదు పదునైన వస్తువులు కత్తులు, కత్తెరలు లేదా సూదులు వంటి పదునైన వస్తువులను వాడకూడదు.గ్రహణ సమయంలో చేయవలసిన వాటిని వివరిస్తూ ఆధ్యాత్మికంగా వుంటూ దేవుడిని స్మరిస్తూ ఉండటం చాలా ఉత్తమం ఈ గ్రహణ కాలంలో జపం చేసుకోవాలి కేతు గ్రహ ప్రభావం ఉన్నప్పుడు ఓం కేతవే నమః లేదా మృత్యుంజయ మంత్రం జపించడం వల్ల దోష నివారణ జరుగుతుంది.అలాగే ధ్యానం ఈ సమయంలో చేసే ధ్యానం లేదా జపం వేల రెట్లు అధిక ఫలితాన్ని ఇస్తుందని శాస్త్రం చెబుతోంది. అలాగే లలితా సహస్రనామం చేస్తే చాలా మంచిది ఈ లలిత అమ్మవారిని ధ్యానిస్తూ అమ్మవారి నామాలను స్మరించడం చాలా శుభప్రదం. గ్రహణం తర్వాత చేయాల్సినవి ఏమిటి అంటే శుద్ధి గ్రహణం వదిలిన వెంటనే ఇల్లు శుభ్రం చేసుకుని, తల స్నానం చేయాలి.పూజ స్నానం తర్వాత ఇంట్లోని పూజా గదిని శుద్ధి చేసి, దీపారాధన చేసుకోవాలి.దానం కేతు దోష నివారణ కోసం ఉలవలు, నల్లని వస్త్రం లేదా దుప్పటి దానం చేయడం మంచిది అని తెలిపారు ఇవి అన్ని నియమాలను పాటించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి అని ఆ దేవుడిని ప్రార్థిస్తూన్నాను అని తెలిపారు.

## ,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఊటుకూరి కళ్యాణి పెద్దగోపతి గ్రామపంచాయతీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు,



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 2** గ్రామంలో ప్రస్తుతం ఉన్న 11 కె.వి కరెంట్ లైన్‌ను గ్రామం మధ్య నుంచి కాకుండా ఊరి బయటకు మార్చాలని ఆమె కోరారు. ఈ మార్పు వల్ల ప్రజలకు భద్రత కలుగుతుందని, ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. అదేవిధంగా పెద్దగోపతి గ్రామపంచాయతీ పరిధిలోని అనంతారం, బట్లకుంట మరియు పెద్దగోపతి గ్రామాల్లో డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని ఎంపీ ని వినతిపత్రం ద్వారా అభ్యర్థించారు. గ్రామాభివృద్ధి దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ,లి కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరు రంజిత్, డి ప్రకాష్, చొప్పదంటి మహేష్, రాంబాబు, అజయ్, రఘు, నవీన్, నరేష్, చందు, రమణ, ఇతరులు మరియు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోండి

**జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 2** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను నిర్దిష్ట గడువులో పరిష్కరించేందుకు అధికారులు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, అదనపు కలెక్టర్ విద్యాచందనలతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలపై ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 2** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాల్వంచలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం తెలంగాణ సామాజిక సంక్షేమ నివాస పాఠశాల పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. జిల్లాలోని 37 కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని కలెక్టర్ తెలిపారు.

## శాసనసభ స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

**జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 2** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ జయంతి సందర్భంగా ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ స్పీకర్‌గా నిష్పాక్షికంగా సేవలందించి శాసనసభ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎవఅబ +శీజుఖ్రీ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎఱఎఖ జష్ఖుఅఖుఖు, కొత్తగూడెం ఆర్డీవో మీఖఎష్త్రబ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ద

## మహిళాదినోత్సవ పోస్టర్, క్యాలెండర్ ఆవిష్కరణ



**జగిత్యాల, మార్చ్ 02, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులో తేదీ మార్చి 6,7, 8 తేదీలలో జరిగే మహిళా దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా 2026 మార్చ్ 02 సోమవారం రోజున క్యాలెండర్, పోస్టర్ ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్ లతా మరియు బీసీ సంక్షేమ అధికారి సునీత.జిల్లా ఆడిట్ అధికారి సుజాత. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సత్యమ్మ.మహిళా విభాగం కన్వీనర్ రచన , మమత కలెక్టర్ కార్యాలయ మహిళా ఉద్యోగులు జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు కందుకూరి రవిబాబు కోశాధికారి గణేష్ డి ఆర్ డి ఏ విజిలెన్స్ అధికారి వకీల్ రెవెన్యూ అధికారి వెంకట కిషన్ పాల్గొన్నారు

## మరోసారి ప్రజాబంధువు గా బడుగు బలహీన వర్గాలకు అండగా మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్.

**పీడిత ప్రజల నాయకులు, పేదల పక్షపాతి స్వర్గీయ క్రీ. శే. పల్లా జాన్ రాములు కుమారుడు ప్రముఖ సమాజ సేవకులు, యువ నాయకులు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో "ఉచిత మెగా కంటి వైద్య శిబిరం" మరియు "రక్తదాన శిబిరానికి" భారీ స్పందన తో విజయవంతమైంది**





**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 2** ఖమ్మం ప్రముఖ మిషన్ హాస్పిటల్ ప్రాంగణం లో పల్లా కిరణ్ చే నిర్వహించబడిన "ఉచిత మెగా కంటి వైద్య శిబిరము" మరియు రక్తదాన శిబిరం భారీగా విజయవంతమైంది. ఈ శిబిరానికి సుమారు 1000 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలు పాల్గొని, నిపుణులైన డాక్టర్ల తో వైద్యం చేయించుకున్నారు. వీరికి ఉచితంగా కంటికి సంబంధించిన మందులు మరియు కళ్ళజోళ్ళు పల్లా కిరణ్ ఉచితంగా అందజేశారు. పల్లా కిరణ్ పిలుపుతో పెద్దఎత్తున దాతలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం లో దాతలు ఇచ్చిన రక్త యూనిట్స్ ని సేకరించి, నిరుపేదలకు ఉపయోగపడే విధంగా పల్లా కిరణ్ గవర్నమెంట్ హాస్పిటల్ కి అందజేశారు. ఈ మెగా కంటి వైద్య శిబిరానికి "వాసన్ ఐ కేర్" నుంచి నిపుణులైన వైద్యులు, సిబ్బంది వారి సేవలను అందించారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాధ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, కాలేజీల్లో సమస్యలు

**పరీక్షల సమయంలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ ,వార్డెన్స్ తప్పనిసరిగా ఉండాలి**
**ట్యూటర్,స్నాక్స్, సదుపాయాలు కల్పించాలి:**
**ఉమ్మడి జిల్లా ఇంచార్జీ దామాల సత్యం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 2** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న సమస్యలపై తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి దామాల సత్యం మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శి అధికారులకు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ ఫిర్యాదు చేశారు. జిల్లాలోని అనేక ప్రభుత్వ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులకు సరైన స్నాక్స్, పోషకాహారం మరియు మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని పేర్కొన్నారు. కొన్ని హాస్టళ్లు, గురుకులాల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉండటంతో విద్యార్థులు చదువుకు అనుకూలమైన వాతావరణం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల సమయంలో హాస్టల్ వార్డెన్లు, గురుకుల సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అవసరమైన ఆహారం, స్నాక్స్ మరియు ఇతర సదుపాయాలు వెంటనే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని హాస్టళ్లు, గురుకులాలు, కాలేజీల పరిస్థితిపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ తరఫున కోరారు. అధికారులు నిర్లక్ష్యం కొనసాగిస్తే విద్యార్థి సంఘాల తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుయ్యాన వీరబాబు,కార్యదర్శి వరద సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ సిఫార్సులు అభ్యంతరకరం

**టీఎస్ యుటిఎఫ్**
**రాష్ట్ర అధ్యక్షులు చావా రవి**




**జోగులాంబ గద్వాల, మార్చి 02 (అక్షర రేఖ)** : తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సిఫార్సులు చాలావరకు అభ్యంతరకరంగా ఉన్నాయని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పేర్కొన్నారు.విద్యా కమీషన్ ఉపాధ్యాయ వేతనాల గురించి మాట్లాడడం అభ్యంతరకరం అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన నివేదిక ఉపాధ్యాయుల వేతనాలపై మాట్లాడడం అభ్యంతరకరంగా ఉందని రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. సోమవారం టి. ఎస్. యు. టి. ఎఫ్. జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ విద్యా కమిషన్ ఇచ్చిన నివేదికలో ఉపాధ్యాయులకు సంబంధించి వారు చేసిన సిఫారసులు చాలా వరకు అభ్యంతరకరంగా ఉన్నాయని అవి ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపారు.వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా కమిషన్ చేసే సిఫారసులు విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయ వృత్తికి ఎక్కువ వేతనాలు ఉండాలనే జాతీయ విద్యా కమిషన్ ( కొఠారి కమిషన్ ) సూచనలకు భిన్నంగా సూచనలు చేయడం విచారకరం అన్నారు.ఉపాధ్యాయ సంఘాలు పోరాటాల ద్వారా సాధించుకున్న అరకొర సౌకర్యాలు కూడా కమిషన్ చాలా ఎక్కువనే దృష్టిలో వ్యాఖ్యానించడం సరైంది కాదు అన్నారు. వేతనాలు పెంపు అనేది ద్రవ్యోల్బణం ఆధారంగా పిఆర్సి కమిటీ సిఫార్సుల మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలు పెంచడం అనేది జరుగుతుంది.విద్య కమిషన్ సిఫార్సులో పాఠశాల మౌలిక వసతుల విషయంలో విద్యారంగానికి 18 శాతం బడ్జెట్ కేటాయింపును స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రంలో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే చెల్లించాలని, అదేవిధంగా రెండవ పీ.ఆర్.సి నివేదికను ప్రభుత్వం తెప్పించుకుని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర కార్యదర్శి రవి ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు కుమార్ నాయుడు, వెంకటరమణ, బీసన్న, చంద్రకాంత్ వధన్, రాజశేఖర్, చిరంజీవి నాయుడు, ఆంజనేయులు, రాముడు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

